# కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక



బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

### గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే గండ్ర

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 5(నమస్తే తెలంగాణ) : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి 14వ వార్డు కాంగ్రెస్ ఇన్‌చార్జి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుర్గం అశోక్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందని, రానున్న రోజుల్లో సీఎం కేసీఆర్ నాయకత్వంలో అందరు కలిసి పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గండ్ర చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. తనతో పారు సుమారు 100మంది బీఆర్ఎస్‌లో చేరారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, నాయకుడు వెన్నంపల్లి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# తెలంగాణ పల్లెలు ప్రగతి దీపాలు

- స్వరాష్ట్రంలో అభివృద్ధి పరుగులు
- అన్ని వర్గాలకూ సంక్షేమ పథకాలు
- ఓర్వలేకే ప్రతిపక్షాల ఆరోపణలు
- కుల వృత్తులను ఆదుకున్న సీఎం కేసీఆర్
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- మొగుళ్లపల్లి, చిట్యాల మండలాల్లో సుడిగాలి పర్యటన
- పలు ప్రారంభోత్సవాలు, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- ఆడబిడ్డలకు బతుకమ్మ చీరెల పంపిణీ



చిట్యాల : నవాబుపేటలో డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

మొగుళ్లపల్లి/ చిట్యాల, అక్టోబర్ 5 : వెనుకబడిన గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి ప్రగతి కాంతులు నింపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం ఆయన మొగుళ్లపల్లి మండలంలోని 16 గ్రామాలు, చిట్యాల మండలంలోని మూడు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. బతుకమ్మ చీరెలు, కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. మొగుళ్లపల్లి మండలం నర్సింగాపూర్‌లో రూ.20 లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని ప్రారంభించి, రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. మొట్లపల్లి గ్రామంలో రూ.30 లక్షలతో నిర్మించిన జీపీ భవనం, మన ఊరు మన బడిలో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. రూ.20 లక్షలతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. కాసులపాడు గ్రామంలో రూ.20 లక్షలతో జీపీ భవనం, రూ.5లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఎల్లారెడ్డిపల్లెలో రూ.1.50కోట్లతో బ్రిడ్జి నిర్మాణం, రూ.10 లక్షలతో యాదవ కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేశారు. పిడిసిల్లలో రూ.10 లక్షలతో సీసీ పనులను ప్రారంభించారు. పర్లపల్లిలో రూ.14 కోట్లతో పర్లపల్లి–రాఘవరెడ్డిపేట బీటీ రోడ్డు, రూ.30 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. పెద్దకోమటిపల్లి, ఇప్పలపల్లి, కొర్కిశాల, ములుకలపల్లి, అంకుషాపురం, మేదరమెట్ల, మొట్లపల్లి గ్రామాల్లో ఒక్కో గ్రామంలో రూ.10 లక్షలతో సీసీ పనులకు శంకుస్థాపన చేశారు. ఆకినపల్లిలో రూ.20 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణం, మేదరమెట్లలో రూ.20 లక్షలతో పంచాయతీ భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. అంకుషాపురం, పాత ఇస్సీపేట గ్రామాల్లో నిర్మించిన పంచాయతీ భవనాలను ప్రారంభించారు. ఇస్సీపేటలో రూ.60 లక్షలతో నిర్మించనున్న సొసైటీ కాంప్లెక్స్ పనులకు శంకుస్థాపన చేశారు. చిట్యాల మంలంలోని జడల్‌పేటలో రూ.50లక్షలతో డ్రైనేజీ, నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడుతున్న రామచంద్రపూర్‌లో రూ.10 లక్షలతో సీసీ రోడ్లు, నవాబుపేటలో రూ.10లక్షలతో సీసీ రోడ్లు, రూ.60లక్షల సైడ్ డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం నవాబుపేట ఎస్సీ కాలనీ వాసులు సమస్యలను విన్నవించగా పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అలాగే మహిళలకు కుట్టు మిషన్లు, కల్యాణలక్ష్మి చెక్కులు, బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వరాష్ట్రంలో తెలంగాణ అభివృద్ధిలో దూసుకెళ్తున్నదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టుదలతో అన్ని వర్గాలు ఆర్థికంగా బలపడుతున్నాయన్నారు. అందులో భాగంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పక్ష పార్టీలు ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నాయని ప్రజలు గమనించాలన్నారు. పని చేసేవారికి పట్టం కడితే మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పల్లెలు, పట్టణాలను ఏకకాలంలో అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నదన్నారు. పల్లెలు స్వయం సమృద్ధి సాధించినప్పుడే గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుందన్న మహాత్మా గాంధీ మాటలను సీఎం కేసీఆర్ నిజం చేస్తున్నారన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, అభివృద్ధిలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గండ్ర పిలుపునిచ్చారు. ఇప్పటికే రెండు సార్లు ఎమ్మెల్యేగా ఒక సారి చీఫ్ విప్‌గా పని చేసి భూపాలపల్లిని అభివృద్ధి చేశానన్నారు. మరో అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో మొగుళ్లపల్లి జడ్పీటీసీ జడ్పీటీసీ జోరుక సదయ్య, ఎంపీపీ యార సుజాతా సంజీవరెడ్డి, సొసైటీ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, చిట్యాల మార్కెట్ చైర్మన్ కొడారి రమేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, సర్పంచులు చదువు అన్నారెడ్డి, నైనకంటి ప్రభాకర్‌రెడ్డి, పెంతల రాజేందర్, గుంటి లక్ష్మి, దానవేన రాములు, కొనుకటి అరవింద్‌రెడ్డి, గాలి చంద్రమౌళి, కొడారి సునీత, నరహరి పద్మ, నరహరి వెంకట్‌రెడ్డి, గడ్డం రాజు, జోరుక ప్రేమలత, ఏకాంబ సుగుణ, బెల్లంకొండ శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధాకర్, చిట్యాల ఎంపీపీ దావు వినోద, జడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కో ఆర్డినేటర్ రవీందర్‌రావు, సర్పంచులు కామిడి రత్నాకర్‌రెడ్డి, హుజ్రబేగం, కసిరెడ్డి సాయిసుధ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే గండ్ర చిత్రపటానికి క్షీరాభిషేకం

టేకుమట్ల, అక్టోబర్ 5 : టేకుమట్ల– రాఘవరెడ్డిపేట గ్రామాల మధ్య ఇటీవల కూలిన చలివాగు వంతెన పునర్ నిర్మాణం కోసం రూ.5కోట్లు కేటాయించినందుకు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చిత్రపటాలకు గురువారం క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ భారీ వరదలకు చలివాగుపై ఉన్న వంతెన కూలిపోవడంతో టేకుమట్ల మండలం రెండు భాగాలుగా విడిపోయి రాకపోకలకు అంతరాయమేర్పడిన విషయం తెలిసిందే.. దీంతో సమస్యను మంత్రులు కేటీఆర్, ఎర్రబెల్లి దయాకర్, సత్యవతిరాథోడ్ ద్వారా ఎమ్మెల్యే గండ్ర సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే నిధులు మంజూరు చేయించడం హర్షణీయమన్నారు. త్వరలో వంతెన పూర్తి స్థాయిలో మరమ్మతులు జరిగి తిరిగి రవాణా సౌకర్యాలు మెరుగుపడనున్నాయన్నారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు కూర సురేందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి, సర్పంచులు చదువు మధుర, పోలాల సరోత్తంరెడ్డి, ఉమేందర్‌రావు, మహిపాల్‌రెడ్డి, రామారావు, వెంకటేశ్వర్‌రెడ్డి, ఆది రఘు, గందం సారయ్య, తోట గట్టయ్య, సురేందర్‌రెడ్డి, సరోత్తంరెడ్డి, చిలుక మల్లయ్య, కుర్రె మల్లయ్య, బొడ్డు సదానందం పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే గండ్ర చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ, నాయకులు

## త్రికూటాలయం వద్ద శ్రమదానం

వెంకటాపూర్, అక్టోబర్ 5 : రామప్ప హరితహోటల్‌లో గురువారం నాలుగో రోజు వరల్డ్ హెరిటేజ్ వలంటీర్స్ క్యాంపెయిన్ నిర్వహించారు. ముందుగా పాత గెస్ట్ హౌస్ ఆవరణలో యోగా శిక్షణ ఇచ్చారు. హెరిటేజ్ ఇన్ ద హాండ్స్ ఆఫ్ యంగ్ కెపాసిటీ బిల్డింగ్ అండ్ ట్రెయినింగ్‌పై ప్రొఫెసర్ మధు వొట్టేరి, ద డైనమిక్స్ పాట్రొనేజ్ అండ్ ఇండియన్ డ్యాన్స్ పెర్ఫామెన్స్‌పై డాక్టర్ సింధూజ, మెటీరియల్ క్యారెక్టరైజేషన్ అండ్ డెవలప్‌మెంట్‌పై నిట్ ప్రొఫెసర్, డాక్టర్ రితీశ్ కుమార్, ఆన్‌లైన్ క్లాస్‌లో పాండు రంగరావు వివరించారు. అనంతరం త్రికూటాలయంలో వలంటీర్స్ శ్రమదానం చేసి పిచ్చిమొక్కలు, చెత్తను తొలగించారు. కార్యక్రమంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్టు సభ్యులు శ్రీధర్‌రావు, కాకతీయ యూనివర్సిటీ స్కాలర్ కొక్కుల ప్రశాంత్, ట్రస్టు సభ్యులు శ్రీనివాస్, టూరిజం, కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



రామప్ప త్రికూటాలయం వద్ద శ్రమదానం చేస్తున్న వలంటీర్స్

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

### ఐటీడీఏ పీవో అంకిత్

వాజేడు, అక్టోబర్ 5 : విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఐటీడీఏ పీవో అంకిత్ అన్నారు. మండలకేంద్రంలో ట్రైబల్ వెల్ఫేర్ బాలిక రెసిడెన్సియల్ పాఠశాలను పీవో ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు దుప్పట్లు, బెడ్‌షీట్లు, నోట్ పుస్తకాలు పంపిణీచేశారు. ఈ పాఠశాలలో 5 నుంచి ఇంటర్ వరకు విద్య అందించనున్న నేపథ్యంలో వసతులను పరిశీలించారు. ఎంఈవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్న పీవో అంకిత్

## భూపాలపల్లి డిగ్రీ కళాశాలను సందర్శించిన న్యాక్ పీర్ కమిటీ



విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలిస్తున్న న్యాక్ పీర్ కమిటీ సభ్యులు

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 5: భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను న్యాక్ పీర్ కమిటీ సందర్శించి కళాశాలలో కల్పించిన వసతులపై సంతృప్తి చెందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యాం ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. యూజీసీచే నియమించిన త్రిసభ్య కమిటీ బుధవారం, గురువారం కళాశాలలో పర్యటించింది. మౌలిక సదుపాయాలు, విద్యాబోధన, విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పరిశీలించారని వెల్లడించారు. న్యాక్ పీర్ కమిటీ చైర్మన్ గా డాక్టర్ శంకర్, వైస్ చాన్సలర్‌గా ఎల్ కొఠారి, కో ఆర్డినేటర్‌గా డాక్టర్ ఫయాజ్ అహ్మద్ నిఖా, మెంబర్‌గా డాక్టర్ సుకొండ భట్టాచార్య ఉన్నారన్నారు. రెండు రోజుల సందర్శనలో భా గంగా పరిశీలించిన అంశాలపై కమిటీ సంతృప్తి చెందినట్లు చెప్పారు. కార్యక్రమంలో కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ శ్రీనాథ్, డాక్టర్ బీ రాములు, డాక్టర్ గౌరీ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.